మాస్టర్స్ + ఎథికల్ హ్యాకింగ్.. ఎంత మేలు?

ఎంసీఏకు సిద్ధమవుతున్నాను. మాస్టర్స్ చేస్తూనే ఎథికల్ హ్యాకింగ్ శిక్షణ తీసుకుంటే ఎంసీఏపై ప్రభావం పడుతుందా? - వి.భాను

ప్రస్తుతం ఉన్న ఉద్యోగ మార్కెట్‌లో డిగ్రీతో పాటు అదనంగా పొందిన నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటున్నాయి. ఏదైనా డిగ్రీ చదువుతూ, ఆ డిగ్రీకి సంబంధించిన ఇతర కోర్సులు నేర్చుకోవడం వల్ల లాభమే కానీ, నష్టం ఉండదు. ఎంసీఏతో పాటు హ్యాకింగ్‌లో శిక్షణ పొందడం వల్ల సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టున్నవారి సంఖ్య తక్కువగా ఉండటం వల్ల ఆ కోర్సులో శిక్షణ పొందినవారికి డిమాండ్ ఉంది. కానీ మీరు రెగ్యులర్‌గా చదవబోయే ఎంసీఏను అశ్రద్ధ చేయకూడదు. రెండింటినీ సమన్వయం చేస్తూ విషయ పరిజ్ఞానాన్ని, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. అదే సమయంలో హ్యాకింగ్‌లో మెలకువలను కూడా నేర్చుకొని, అందులో సర్టిఫికేషన్ పొందితే పేరున్న సంస్థలో ఆకర్షణీయ వేతనంతో ఉద్యోగం లభిస్తుంది.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

కొత్త ఏడాది.. కొడదాం ఐటీ కొలువు!

ఎన్నో కొత్తకొత్త అవకాశాలకు నెలవైన ఐటీ రంగంలో.. ఉద్యోగం సంపాదించడం కోట్ల మంది విద్యార్థుల కల! దానికోసం కనిపించిన కోర్సులన్నీ చేస్తూ కష్టపడుతూ ఉంటారు. అయితే ట్రెండ్‌కు తగిన విధంగా మనం నేర్చుకునే స్కిల్స్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా కోరుకున్న జాబ్‌ను సులభంగా చేజిక్కించుకునే వీలుంటుంది. ఇలా ప్రస్తుతం ఎటువంటి నైపుణ్యాలున్నాయో... వాటిని ఎలా నేర్చుకోవాలో.. పూర్తి వివరాలు తెలుసుకుందామా!

ఐటీ రంగంలో ఉన్నవి లెక్కలేనన్ని విభాగాలు, ఉద్యోగాలు.. కానీ వాటిని అందుకోవడానికి కావాల్సిన నైపుణ్యాలే పెద్ద సవాలు! కొందరు సరైన వ్యూహంతో తక్కువ సమయంలోనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలిగితే.. మరికొందరు ఎంతకాలమైనా నచ్చిన కొలువు దక్కక ఇబ్బందిపడుతుంటారు. అయితే అవసరమైన నైపుణ్యాలు ఉన్నవారికి డిమాండ్ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. నిజానికి ఐటీ రంగాన్ని నిపుణుల కొరత వేధిస్తూ ఉందని ఎప్పటికప్పుడు సర్వేలు చెబుతూనే ఉన్నాయి. ఒకపక్క అభ్యర్థులు ఏం నేర్చుకుని, ఎలా ఉద్యోగాలు పొందాలో తెలియక అవస్థ పడుతుంటే, మరోపక్క కంపెనీలు చక్కని స్కిల్స్ కలిగిన వారి కోసం ఎదురుచూస్తున్నాయి. కొత్త ఏడాదిలో అయినా ఈ గ్యాప్‌ను అర్థం చేసుకుని సరైన దారిలో ప్రయాణం మొదలుపెట్టడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం. 2024లో డిమాండ్ ఉండబోయే స్కిల్స్ ఏమిటో ఒక్కసారి పరిశీలిస్తే..

సిస్టమ్స్ - నెట్‌వర్క్స్

కంప్యూటర్ సిస్టమ్స్, నెట్‌వర్క్స్ చక్కగా పనిచేస్తున్నాయో లేదో సరిగ్గా చూసుకోవడం పనులు సాఫీగా సాగేందుకు చాలా అవసరం. ఇలా సరిచూడగలిగే నైపుణ్యాలు సాధించినవారు సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్ వంటి కొలువుల్లో చేరవచ్చు. ఈ స్కిల్స్ కేవలం సాధారణ పరిస్థితుల్లోనే కాకుండా క్లౌడ్ అడ్మినిస్ట్రేషన్‌లో పని చేసేటప్పుడు సైతం ఎంతగానో ఉపయోగపడతాయి. సాధారణంగా వీటిలో..

- విండోస్, లైనెక్స్, మాక్ ఆపరేటింగ్ సిస్టమ్స్ గురించి తెలుసుకోవడం.
- కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టలేషన్, కాన్ఫిగరింగ్ నేర్చుకోవడం.
- క్లౌడ్ అడ్మినిస్ట్రేషన్ - అప్లికేషన్.
- లోకల్ ఏరియా నెట్‌వర్క్, వైడ్ ఏరియా నెట్‌వర్క్స్, స్టోరేజ్ ఏరియా నెట్‌వర్క్స్, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్స్.. ఇలా అన్నింటినీ నిర్వహించడం.
- బృంద సభ్యులకు ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడంలో సహాయం చేయడం.. ఇలా వివిధ రకాల నైపుణ్యాలు అవసరం అవుతాయి. వీటిని నేర్చుకుంటే ఈ విభాగంలో స్థిరపడొచ్చు.

డేటా అనాలిసిస్

వివిధ ఐటీ టాస్కుల్లో డేటాను విశ్లేషణ చేయడం చాలా ముఖ్యం. పర్‌ఫార్మెన్స్ డేటాను మానిటర్ చేయడం ద్వారా సెక్యూరిటీ సమస్యలను గుర్తించడం, వినియోగంలో ఇబ్బందులను గుర్తించడంలో బృందాలకు సహాయం చేయవచ్చు. ఐటీలో డేటాతో పనిచేసేవారు డేటా అడ్మినిస్ట్రేటర్లు, డేటా ఇంజినీర్లుగా రాణిస్తారు. వీరికి ఎస్‌క్యూఎల్, స్టాటిస్టిక్స్, పైతాన్ లాంగ్వేజ్‌లపై పట్టు ఉండాలి. డేటాను సేకరించడం, నిర్వహించడం, నిల్వ చేయడం, విశ్లేషించడం, అవసరమైనప్పుడు దాని నుంచి ఇన్‌పుట్స్ తీసుకోగలగడం.. ఇలాంటి నైపుణ్యాలన్నీ డేటా అనాలిసిస్ కిందకు వస్తాయి. డేటా సంబంధిత ఉద్యోగాలు చేయాలి అనుకునేవారు ఏదైనా డేటా మేనేజింగ్ టూల్‌ను కూడా నేర్చుకోవడం మరింత ఉపకరిస్తుంది.

సెక్యూరిటీ

ప్రతి ఐటీ విభాగానికీ, బృందానికీ సెక్యూరిటీ తప్పనిసరి. సమాచారం, ఇతర విలువైన అంశాలు చోరీకిగానీ, వేరే ఇతర ఏవిధమైన డ్యామేజ్‌కు గురికాకుండా చూసుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. సెక్యూరిటీకి సంబంధించిన అంశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం కూడా ఇందులో భాగం. హెల్ప్ డెస్క్, నెట్‌వర్కింగ్, సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన నైపుణ్యాలను సాధన చేయడం ద్వారా సెక్యూరిటీ స్కిల్స్ నేర్చుకునే వీలుంటుంది. దీన్ని విపులంగా పరిశీలిస్తే..

- ఫిజికల్, నెట్‌వర్క్, సాఫ్ట్‌వేర్ సెక్యూరిటీ
- ఫైర్ వాల్స్, రూటర్స్ ఇన్‌స్టలేషన్
- డేటా ఎన్‌క్రిప్షన్
- రిస్క్ మిటిగేషన్ స్ట్రాటజీ, థ్రెట్ అనాలిసిస్
- పీసీఐ - డీఎస్ఎస్, హెచ్ఐపీపీఏ, సీసీపీఏ నాలెడ్జ్
- ఎథికల్ హ్యాకింగ్, పెనిట్రేషన్ టెస్టింగ్.. ఇలా మరింత లోతుగా ఈ సబ్జెక్టును సాధన చేయడం ద్వారా సెక్యూరిటీ విభాగాల్లో కొలువులు సాధించవచ్చు.

ప్రోగ్రామింగ్

సాఫ్ట్‌వేర్ డెవలపర్లుగా, వెబ్ అప్లికేషన్లు, వెబ్‌సైట్లు డెవలప్ చేసేందుకు ప్రోగ్రామింగ్ నాలెడ్జ్ తప్పనిసరి. టాస్క్‌లకు ఆటోమేట్ చేయాలి అనుకునే ఐటీ ఉద్యోగులు అందరికీ దీనిపై అవగాహన ఉండే తీరాలి. పైతాన్, సీ ప్లస్ ప్లస్, జావా స్క్రిప్ట్, రూబీ, పవర్‌షెల్ వంటి లాంగ్వేజ్‌లు నేర్చుకోవడం ద్వారా దీనిపై పట్టు సాధించవచ్చు. ఏం చేయాలో, ఎలా చేయాలో కంప్యూటర్‌కు తెలియజెప్పే ఈ పనిలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త మార్పులు వస్తూనే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పెరుగుదలతో ప్రోగ్రామింగ్‌లో కొత్త అవసరాలు, అవకాశాలు ఏర్పడుతున్నాయి. వీటిని అందిపుచ్చుకోవడం ద్వారా డెవలపర్‌గా కెరియర్‌ను ప్రారంభించవచ్చు.

డెవోప్స్

డెవలప్‌మెంట్, ఆపరేషన్స్‌ల కలయిక ఇది. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ బృందాల మధ్య వారధిగా పనిచేస్తుంది. ఒక ఐటీ సంస్థను నడిపించడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుంది. దీనితో పనిచేయడం నేర్చుకోవడం ద్వారా డెవోప్స్ ఇంజినీర్‌గా కెరియర్‌ను ప్రారంభించవచ్చు. ఇందుకోసం..

- కంటిన్యువస్ డెలివరీ థియరీపై అవగాహన ఉండాలి.
- డాకర్, క్యూబర్‌నెటిస్ వంటి కంటైనర్ టెక్నాలజీ ఏదైనా నేర్చుకోవాలి.
- పైతాన్, రూబీ, సీ వంటి ఏదైనా ఒక స్క్రిప్టింగ్ లాంగ్వేజ్ వచ్చి ఉండాలి.
- క్లౌడ్ ఆపరేషన్స్ తెలిసి ఉండాలి. ఈ నైపుణ్యాలను సాధన ద్వారా ప్రయత్నించవచ్చు.

క్లౌడ్ కంప్యూటింగ్

క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసి నిర్వహించడం వరకూ అన్నిరకాలైన క్లౌడ్ కంప్యూటింగ్ స్కిల్స్ ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్నాయి. దీనితో పనిచేయడం నేర్చుకోవడం ద్వారా క్లౌడ్ డెవలపర్, అడ్మినిస్ట్రేటర్, ఆర్కిటెక్ట్.. వంటి వివిధ కొలువుల్లోకి వెళ్లవచ్చు. ఏడబ్ల్యూఎస్, గూగుల్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ అజ్యూర్, ఒరాకిల్ వంటి టెక్నాలజీలు ఏదైనా నేర్చుకుని ఇందులో కెరియర్ కోసం ప్రయత్నించవచ్చు

మెషిన్ లెర్నింగ్

ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఒక ముఖ్యభాగం. ప్రోగ్రామర్లు, డేటా ప్రొఫెషనల్స్‌కు ఇది అత్యంత ఆవశ్యకమైన నైపుణ్యం. ఇందులో బేసిక్ స్కిల్స్‌ను ఆన్‌లైన్ ద్వారా నేర్చుకోవడం ప్రారంభించవచ్చు. అనంతరం ప్రొఫెషనల్‌గా సాధన చేస్తే ఉద్యోగాల్లోకి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది.

- పారామెట్రిక్, నాన్‌పారామెట్రిక్ అల్గారిదమ్స్, కెర్నల్స్, క్లస్టరింగ్, డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ వంటివి నేర్చుకోవడం ద్వారా దీనిపై పట్టు సాధించవచ్చు.

నేర్చుకోవడం ఎలా?

ఐటీ కెరియర్‌లో విజయాన్ని అందుకోవాలంటే ఈ కింది విధాలుగా స్కిల్స్ నేర్చుకునేందుకు ప్రయత్నించవచ్చు.

- **సొంతంగా:** చాలా వరకూ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు, డేటా అనాలిసిస్ టెక్నిక్స్, మరికొన్ని ఐటీ స్కిల్స్‌ను ఆన్‌లైన్ కోర్సులు, హోమ్ ప్రాజెక్టుల ద్వారా సొంతంగా నేర్చుకునే వీలుంటుంది.
- **సర్టిఫికేషన్స్ :** ప్రొఫెషనల్ అవసరాలకు తగిన విధంగా నైపుణ్యాలు ఉన్నాయో లేదో పరీక్షించుకునేందుకు సర్టిఫికేషన్స్ ఉపయోగపడతాయి. సర్టిఫికేషన్‌ను అందించగలిగే పరీక్షను పాసయ్యేందుకు చదవడం ద్వారా మరింత రాణించగలుగుతాం. ఆసక్తులకు తగిన విధమైన ప్రాథమిక స్థాయి పరీక్షలు ఏం ఉన్నాయో సరిచూసుకుని దరఖాస్తు చేయవచ్చు.
- **బూట్‌క్యాంప్స్ :** కొన్ని వారాలు, నెలలపాటు కొనసాగే బూట్‌క్యాంప్స్ కచ్చితమైన స్కిల్స్‌ను తీరైన రీతిలో నేర్పించగలవు. ప్రోగ్రామింగ్‌కు సంబంధించి బూట్‌క్యాంప్స్ ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలకు కూడా ఇవి లభిస్తాయి.

ఇటువంటి మరిన్ని నైపుణ్యాల గురించీ, వాటిని ఉపయోగించుకుని ఐటీ కొలువు తెచ్చుకునే మార్గాల గురించీ మరో కథనంలో...

కెరియర్ ఎంపిక విషయంలో కాలేజీ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి.. సలహాలూ, సూచనలూ ఇవ్వడానికి ఒక వేదిక ఉంటే బాగుంటుందని ఎంతోమంది ఎన్నో సందర్భాల్లో అనుకునే ఉంటారు కదా.. సరిగ్గా ఇలాంటి ఆలోచనతోనే చక్కని కార్యక్రమం అందిస్తోంది ఇంటర్న్‌శాల. దీనిద్వారా కళాశాల విద్యార్థులకు కెరియర్ ఎంపికకు సంబంధించిన అంశాల్లో అవగాహన పెంచుకునే అవకాశం కలుగుతుంది.

కళాశాల విద్యార్థులకు కెరియర్ శిక్షణ

మైక్రోసాఫ్ట్, ఇంటర్న్‌శాల సంయుక్తంగా 'టేక్ లెసన్స్' అనే ప్రోగ్రామ్‌ను రూపొందించాయి. దీని ద్వారా ఉద్యోగ సాధనకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని కళాశాల విద్యార్థులకు అందజేస్తారు. పరిశ్రమకు చెందిన నిపుణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిజిటల్ మార్కెటింగ్, వెబ్ డెవలప్‌మెంట్, హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్న్‌షిప్స్, ఉద్యోగ సన్నద్ధత, ఎంఎస్-ఎక్సెల్‌లో శిక్షణనిస్తారు.

కొత్త సంవత్సరంలో జనవరి 5 నుంచి 20 వరకూ నిర్దిష్ట అంశాన్ని బట్టి వివిధ తేదీల్లో ఈ శిక్షణ ఆరంభమవుతుంది.

ఈ సెషన్లలో ఉద్యోగ సాధనకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడమే కాకుండా విద్యార్థుల సందేహాలకు సమాధానాలూ చెబుతారు. అలాగే కెరియర్ ఎంపికలో విద్యార్థులకు అవసరమైన సూచనలందిస్తూ వారికి అన్నివిధాలుగా సాయపడతారు. దీనికి హాజరయ్యే విద్యార్థులకు షార్ట్‌టర్మ్ స్కిల్స్ ట్రైనింగ్ కోర్సుల్లో 10 శాతం రాయితీ సదుపాయం కూడా ఉంటుంది. ప్రారంభ స్థాయిలో ఉండే 80కు పైగా కోర్సులకు ఈ సదుపాయం ఉంటుంది. వీటిల్లో ప్రోగ్రామింగ్, ఇంజినీరింగ్, కెరియర్ డెవలప్‌మెంట్, డిజైన్, మీడియా, డేటా సైన్స్, క్రియేటివ్ ఆర్ట్స్, బిజినెస్ అండ్ మేనేజ్‌మెంట్ మొదలైనవి ఉన్నాయి.

'భారత్‌లాంటి అభివృద్ధి చెందుతోన్న దేశంలో సాంకేతిక పురోగతి, సరికొత్త ఆవిష్కరణలు.. స్కిల్స్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి. నైపుణ్యాలున్న వ్యక్తులకు ఉద్యోగాలు ఇవ్వడానికే పరిశ్రమలూ మొగ్గుచూపుతున్నాయి. ఈ క్రమంలో ఎలాంటి వృత్తిని ఎంచుకుంటే విజయం సాధించవచ్చనే విషయంలో యువతకు కొన్ని సందేహాలూ తలెత్తుతుంటాయి. ఇలాంటివారికి ఈ కార్యక్రమం మార్గ నిర్దేశం చేస్తుంది. సరైన కెరియర్‌ను ఎంచుకునే విధంగా నిర్ణయాలు తీసుకోవడంలో యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తాం' అని తెలిపారు ఇంటర్న్‌శాల శిక్షణాధిపతి షాదబ్ ఆలం.

ముఖ్యాంశాలు

- ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా.. నిపుణులు, అనుభవజ్ఞులైన ట్యూటర్ల జాబ్ ఇంటర్వ్యూ నైపుణ్యాలను బోధిస్తారు.
- ప్రోగ్రామ్‌కు ముందురోజుగానీ లేదా అదే రోజునగానీ కాలేజీ విద్యార్థులు తమ పేరును రిజిస్టర్ చేసుకోవచ్చు.
- ఈ మార్గదర్శకాలను పూర్తిగా ఉచితంగా పొందవచ్చు.
- ఆసక్తి ఉన్న విద్యార్థులు ఇతర ప్రోగ్రామ్‌లను కూడా నేర్చుకోవచ్చు.

రిజిస్ట్రేషన్‌కు:
https://takelessons.com/en-in/events/classifieds/internshala

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్ సైకాలజీ (గ్రోత్)

సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: సైకాలజీ (గ్రోత్) నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/94f7de

లీడ్ జనరేషన్

సంస్థ: హెక్స్ వైర్‌లెస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/384fa6

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్

సంస్థ: డిజిటల్ ఇప్సమ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హిందీ మాట్లాడటం, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
internshala.com/i/5e475a

యూఐ/యూఎక్స్ డిజైన్

సంస్థ: లిలక్ మెజాయిక్
స్టైపెండ్: నెలకు రూ.6,000-8,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, క్రియేటివ్ సూట్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఎక్స్‌డి, ఫిగ్మా, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్, యూజర్ ఇంటర్‌ఫేస్ డెవలప్‌మెంట్, వైర్‌ఫ్రేమింగ్ నైపుణ్యాలు
internshala.com/i/249a64

మొబైల్ యాప్/ క్లౌడ్ సొల్యూషన్ ఇంప్లిమెంటేషన్

సంస్థ: కేకేటీ ఆర్థోపెడిక్ స్పైన్ సెంటర్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: జనవరి 4
అర్హతలు: ఫ్లట్టర్ నైపుణ్యం
internshala.com/i/981267

ఐఓఎస్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: ఎపిసోడిక్లాబ్స్ (టెక్నిక్‌ల్యాబ్)
స్టైపెండ్: నెలకు రూ.2,000-2,500
దరఖాస్తు గడువు: జనవరి 2
అర్హతలు: ఐఓఎస్, స్విఫ్ట్ నైపుణ్యాలు
internshala.com/i/e3488b

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

జనరల్ ఇన్సూరెన్స్‌లో..

ముంబయిలోని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- జీఐసీఆర్ఈ శాఖల్లో రెగ్యులర్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ ఖాళీల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ఆఫీసర్- అసిస్టెంట్ మేనేజర్ కేడర్ (స్కేల్ I): 85 పోస్టులు (జనరల్- 35, ఎస్సీ- 12, ఎస్టీ- 6, ఓబీసీ- 26, ఈడబ్ల్యూఎస్- 6, పీడబ్ల్యూడీ- 3)
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ.
వయసు: 01.10.2023 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1,000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: రాజమహేంద్రవరం, విజయవాడ, హైదరాబాద్, కరీంనగర్.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: 12.01.2024.
దరఖాస్తు రుసుము చెల్లింపు తేదీలు: 23.12.2023 నుంచి 12.01.2024 వరకు.
ఆన్‌లైన్ పరీక్ష తేదీ: ఫిబ్రవరి 2024.
వెబ్‌సైట్: https://www.gicre.in/

ఐబీలో 226 పోస్టులు

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్‌కు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో- దేశవ్యాప్తంగా ఐబీ పరిధిలోని సబ్సిడియరీ ఇంటెలిజెన్స్ బ్యూరోల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 226 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.
విభాగాల వారీ ఖాళీలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ- 79; ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్- 147.
అర్హతలు: బీఈ, బీటెక్ (ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి-కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్). లేదా ఎమ్మెస్సీ (ఎలక్ట్రానిక్స్/ ఫిజిక్స్- ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ కంప్యూటర్ సైన్స్) లేదా పీజీ (కంప్యూటర్ అప్లికేషన్స్). గేట్ 2021/ 2022/ 2023 స్కోరు తప్పనిసరి.
వయసు: 12-01-2024 నాటికి 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: గేట్ స్కోరు/ ఇంటర్వ్యూ, సైకోమెట్రిక్/ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, వైద్య పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు రుసుము: జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.200. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.100.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 12.01.2024.
దరఖాస్తు రుసుము చెల్లింపు చివరి తేదీ: 16.01.2024.
వెబ్‌సైట్: https://www.mha.gov.in/en

ప్రవేశాలు

ఐఐఎంలో డాక్టోరల్ ప్రోగ్రామ్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగళూరు- 2024 విద్యా సంవత్సరానికి డాక్టోరల్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
విభాగాలు: డెసిషన్ సైన్సెస్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఎకనామిక్స్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మార్కెటింగ్, ఆర్గనైజేషనల్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ పాలసీ, స్ట్రాటజీ.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ లేదా సీఏ, ఐసీడబ్ల్యూఏ, సీఎస్.
ప్రోగ్రామ్ వ్యవధి: గరిష్ఠంగా అయిదేళ్లు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-01-2024.
వెబ్‌సైట్: www.iimb.ac.in/doctoral-programme-admission

ఐఐటీ గాంధీనగర్‌లో ఎంఏ

ఐఐటీ గాంధీనగర్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డిపార్ట్‌మెంట్- 2024 విద్యా సంవత్సరానికి ఎంఏ (సొసైటీ అండ్ కల్చర్)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ.
ప్రోగ్రామ్ వ్యవధి: రెండేళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-01-2024.
ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ తేదీలు: 09, 10-03-2024.
వెబ్‌సైట్: https://hss.iitgn.ac.in/masc/#admission

ఐఎస్ఐ, కోల్‌కతాలో..

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అప్లైడ్ స్టాటిస్టిక్స్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది
అర్హత: ఏదైనా డిగ్రీ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-01-2024.
వెబ్‌సైట్: www.coursera.org/degrees/statistics-data-analytics-pgdip-isi

ఎయిమ్స్ జోధ్‌పుర్‌లో పీహెచ్‌డీ

జోధ్‌పుర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్- జనవరి-2024 సెషన్‌కు సంబంధించి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 158.
అర్హత: సంబంధిత విభాగంలో మెడికల్ పీజీ.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.01.2024.
వెబ్‌సైట్: https://aiimsjodhpur.edu.in/phd_course.php

కురుక్షేత్ర వర్సిటీలో..

కురుక్షేత్రలోని కురుక్షేత్ర విశ్వవిద్యాలయం, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం- సెల్ఫ్ ఫైనాన్సింగ్ స్కీమ్ కింద సర్టిఫికెట్ కోర్సు ఇన్ స్పోర్ట్స్ ఫిజియోథెరపీ (ఈవెనింగ్ సెషన్)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
కోర్సు వ్యవధి: 3 నెలలు.
అర్హత: 45 శాతం మార్కులతో ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ. బీపీఈఎడ్, ఎంపీఈఎడ్ ఉత్తీర్ణులకు 5% అదనపు వెయిటేజీ ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09.01.2023
వెబ్‌సైట్: https://www.kuk.ac.in/news.php

నాటా 2024 ప్రకటన

నేషనల్ ఆప్టిట్యూడ్ టెస్టు ఇన్ ఆర్కిటెక్చర్ (నాటా) 2024 నోటిఫికేషన్‌ను కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విడుదల చేసింది. ఈ పరీక్షలో చూపిన ప్రతిభతో జేఎన్‌ఏఎఫ్‌ఏయూ, హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ప్రముఖ సంస్థల్లో ఐదేళ్ల బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి అర్హత పొందవచ్చు.
కోర్సు వ్యవధి: బీఆర్క్ కోర్సు వ్యవధి ఐదేళ్లు.
విద్యార్హత: మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులతోపాటు ఇంటర్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు, మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా 50 శాతం మార్కులతో డిప్లొమా పూర్తిచేసినవారూ, చివరి ఏడాది విద్యార్థులు అర్హులే.
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం: 01-02-2024.
పరీక్ష ప్రారంభం: 06-04-2024.
వెబ్‌సైట్: https://www.nata.in/